తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
12 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** విద్యార్థుల భోజనం ఉన్నత నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని నారాయణపేట మున్సిపల్ కమిషనర్ వి.సునీత అన్నారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ నారాయణ పేటలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రత ప్రమాణాలను అంచనా వేసి అన్ని అడ్మినిస్ట్రేటివ్ రిజిస్టర్లను సమీక్షించారు. సిబ్బంది అంకితభావంతో పనిచేసినందుకు ప్రశంసించారు. కళాశాల మొత్తం నిర్వహణ పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థుల శ్రేయస్సు, అభివృద్ధిని నిర్ధారించడానికి ఈ ఉన్నత ప్రమాణాలను కొనసాగించాలని ఆమె బృందాన్ని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్, ఆర్.ఎల్.సి కాజా బహుద్దీన్, జిల్లా కోఆర్డినేటర్ సలీం కళాశాల వంటగది, బియ్యం సరుకులు పరిశీలించారు. స్టాఫ్ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ ప్రశ్నల పరీక్ష ప్రక్రియను పరిశీలించి అధ్యాపక బృందాన్ని అభినందించారు.నీట్, జెఈఈ పరీక్షల నిర్వహణపై శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీష్ తదితరులు ఉన్నారు.

# మోహన్‌బాబుపై మండిపడ్డ జర్నలిస్టులు



- పాత్రికేయులపై దాడి సరికాదని సర్వత్రా ఖండన
- పలు జిల్లాల్లో కొనసాగుతున్న నిరసనలు
- చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాల ఆందోళనలు
- బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

వార్తలు లోపలి పేజీల్లో..

# సోనియా గాంధీ దయతలిస్తే వచ్చింది కాదు

**పోరాట ఫలితమే.. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు**

**కేసీఆర్ ఆమరణ.."దీక్ష ఫలితమే డిసెంబర్ 9"**

**నాడు ఉద్యమాన్ని ఇనుప కాళ్లతో తొక్కింది ఇందిరమ్మ రాజ్యం**

**369 మంది అమరులను బలిగొన్నది కాంగ్రెస్ పార్టీ**

**32 పార్టీలను ఒప్పించి ప్రణబ్ ముఖర్జీతో లేఖ రాయించింది కేసీఆర్**

**సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మంత్రి హరీష్ రావు ఫైర్'**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 11, (జనం సాక్షి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తుతున్న కొనసాగుతున్న ఉద్యమాన్ని1969లో ఇనుప కాళ్లతో తొక్కించి 369 మంది అమరులను పొట్టన పెట్టుకుంది నాడు ఇందిరమ్మ రాజ్యం. సోనియా గాంధీ దయ దక్షిణాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు. అమరుల పోరాట ఫలితం, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం



ఉద్యమకారుల పోరాట ఫలితమే "ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం"..! చంద్రబాబును ఎవరు నిరధిస్తున్నారు..? అంటూ.. నాడు రైఫిల్ పట్టుకొని ఉద్యమకారుల మీదికి వెళ్ళింది ఈ రైఫిల్ రెడ్డి అలియాస్ రేవంత్ రెడ్డి కాదా అంటూ.. మాజీ మంత్రి, భారాస నేత 8లో..

# జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడలకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్ డిసెంబర్ 11 (జనంసాక్షి) :** జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడలకు సంగంబండ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ, కోచ్ బి .గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మక్తల్ ఎంపీడీవో రమేష్ కుమార్ క్రీడల కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ నెల 10న మినీ స్టేడియం గ్రౌండ్లో మక్తల్ మండల స్థాయి సీఎం కప్ పోటీలను నిర్వహించారు. బాలికల విభాగంలో సంగంబండ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు కబడ్డీ, వాలీబాల్ అథెలెటిక్స్ పోటీలలో ప్రథమ స్థానం, ఖో ఖో పోటీలలో ద్వితీయ స్థానం పొంది జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన బాలికలు నారాయణపేట జిల్లాలో ఈ నెల 16 నుండి 21 వరకు జరుగు జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారని వారు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను, అందుకు కృషి చేసిన కోచ్ బి. గోపాలమును, పీఈటీలు వేదవతి, శ్రీలతలను ప్రిన్సిపల్ చంద్రకళ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.

# తిమ్మప్ప స్వామి వీడియో సాంగ్ చిత్రీకరణ ప్రారంభం



**మల్దకల్ డిసెంబర్11 (జనంసాక్షి)** ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)సందర్బంగా రావే పిల్లో సుందరి...మల్దకల్ తిమ్మప్ప జాతరకు వీడియో పాట చిత్రీకరణ బుధవారం ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు,కార్యనిర్వహణ అధికారి సత్యాచంద్ర రెడ్డి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆలయ పరిసర ప్రాంతాల్లో ఈ పాట చిత్రీకరణ జరగటం ఎంతో సంతోషకరంగా ఉందని రాబోయే కాలంలో తిమ్మప్ప స్వామి వారి చరిత్రను కూడా ఒక సినిమా రూపంలో చిత్రీకరించి ప్రజలకు తెలియజేయాలని సందర్భంగా వారు కోరారు.స్వామివారిపై పాట రాసిన ముత్యాల నరసింహులు వీడియో రూపంలో చిత్రీకరిస్తున్నటువంటి ఈ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దీరేంద్ర దాస్, మధుసూదనాచారి, రమేష్, రవి, పట్వారి అరవిందరావు, వెంకటన్న, చంద్రశేఖర రావు, సీతారాం రెడ్డి, వెంకటన్న భీష్మచారి,ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల సర్వే.. పరిశీలించిన అధికారులు

**చారకొండ, డిసెంబర్ 11 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఇండ్లను మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి, శాంతిగూడెం, రామచంద్రాపూరం గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. మండలంలో 17 పంచాయతీల్లో ఇండ్ల కోసం 7284 దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. వాటి వివరాలను పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలను ఈనెల 30 వరకు యాప్లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎంపీవో వెంకటేశ్, మాజీ సర్పంచ్ నరేశ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు రవిశంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండలో కొనసాగుతున్న సీఎం కప్పు క్రీడలు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో రెండవ రోజు బుధవారం ఉస్సాంగ కొనసాగుతూ సీఎం కప్పు క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈరోజు క్రీడల్లో కోటకొండ, బొమ్మను పాడు, కొల్లంపల్లి, చిన్న జట్రం, జాజాపూర్, అభంగ పూర్, తిరుమలపూర్ గ్రామాల విద్యార్థులు క్రీడల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి టి మాస్టర్ రమణ శ్రీధర్. స్కూల్ హెడ్మాస్టర్ సునిత. వైద్య బృందం డాక్టర్. హమీద్ మంజూర్. డాక్టర్ శృతి. డాక్టర్ శిరీష. ఆశ వర్కర్ జయ. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మీడియా పై దాడులు అరికట్టాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** మీడియా పై దాడులు అధికమయ్యాయనీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఐ జే యు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు మీడియా పై మంచు మోహన్ బాబు దాడిని తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్పి యోగేష్ గౌతం కు వినతి పత్రం సమర్పించారు.

## పేటలో 14న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 14న సామూహిక హనుమాన్ చాలీస పారాయణం నిర్వహిస్తు న్నట్లు నిర్వాహ కులు తెలిపారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ దివస్ సందర్భంగా ఈనెల 14వ తేది శనివారం సాయంత్రం 6:30 నింషాలకు చౌక్ బజార్ లోని శ్రీ బసవ్వేశ్వ దేవాలయం దగ్గర సామూహిక హనుమాన్ చాలీస పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పారాయణం లో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలనీ కోరారు.

## భైరం పల్లి ఎచ్ ఎం కు ఘన వీడ్కోలు



**మాగనూర్ డిసెంబర్ 11(జనం సాక్షి):** మాగనూర్ మండలం భైరంపల్లి మండల పరిషత్ పాఠశాలలో బదిలీపై వెళ్లిన హెచ్ఎం శ్రీనివాస్ ను బుధవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పాఠశాలకు ఆయన చేసిన సేవలను గ్రామస్తులు, విద్యార్థులు గుర్తు చేసుకుని మెచ్చుకున్నారు. అలాగే ఇటీవల ప్రమోషన్ మీద వచ్చిన హెచ్ ఎం వినోద్ కుమార్ ను ఉపాధ్యాయుడు శ్రీను నాయక్ నేను గ్రామస్తులు సాదరంగా ఆహ్వానం పలికి సన్మానం చేశారు. గ్రామస్తులు నూతన ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థుల చదువులో అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేఘన, మాజీ ఎస్ ఎం సి చైర్మన్ నర్సప్ప, అంగన్ వాడీ టీచర్ కృష్ణవేణి, రాఘవేంద్ర, బస్వరాజ్, హంపన్న, రఘు గౌడ్, మారెప్ప, శంక్రప్ప, లక్ష్మప్ప, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే సహించేది లేదు

- **జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే సహించేది లేదు**
- **జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి అమానుషం**
- **దాడికి పాల్పడిన మోహన్‌బాబును అరెస్టు చేయాలి**
- **జర్నలిస్టులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే**
- **టీయుడబ్లుజె(ఐ జేయు) సంగారెడ్డిలో నిరసన**





**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 11 (జనంసాక్షి) :** జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే సహించేది లేదని టీయుడబ్లుజె సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి హెచ్చరించారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైజల్ అహ్మద్ పిలుపుమేరకు సంగారెడ్డి కలెక్టరేట్ ముందు బుధవారం జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించి నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే చులకనగా చూస్తూ భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. మోహన్ బాబు కుటుంబ తగాదాలు బయటికి వచ్చినప్పుడు మాత్రమే మీడియా అతని నివాస ప్రాంతానికి చేరుకున్నదని అన్నారు. మీడియాను నియంత్రించే హక్కు, దాడి చేసే హక్కు మోహన్ బాబుకు గాని ఇతరులకు గాని లేదని ఆయన అన్నారు. ఇలాంటి దాడుల వల్ల జర్నలిస్టులు భయపడతారని అనుకుంటే అది వారి భ్రమ అన్నారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్టు రంజిత్ టీవీ5 వీడియో జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు. సమాజ హితానికి పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం ప్రతి ఒక్కరికి ఫ్యాషన్ గా మారిందని విమర్శించారు మీడియాతో మాట్లాడేటప్పుడు సంయమనంతో వ్యవహరించాల్సింది పోయి నోటి దురుసుతనంతో వ్యవహరించడం కాకుండా భౌతిక దాడులకు దిగడం క్షమించరానిదని అన్నారు ఇలాంటి దాడులు పున రావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మోహన్ బాబును, అతని అనుచరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ విచక్షణ కోల్పోయి వ్యవహరించిన మోహన్ బాబుపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి రౌడీ లాగా రెచ్చిపోయి ప్రవర్తించిన మోహన్ బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేయాలి.. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి... అంటూ నినాదాలు చేశారు. అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మమ్మద్ సిద్ధిక్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, బాల ప్రసాద్ యోగానంద రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, మతిన్, డేవిడ్, దండు ప్రభు,నాగరాజు గౌడ్, సునీల్, శ్రీరామ్ శేఖర్, శ్రీనివాస్, పుట్నాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాదీశ స్వామికి ఘన స్వాగతం



**మల్దకల్ డిసెంబర్ 11(జనంసాక్షి) :** ఉడిపి ఫలిమార్ మఠాధితులు శ్రీ విద్యాదీశ తీర్థ స్వామికి మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు బుధవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన సందర్భంగా స్వామీజీకి ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈఓ సత్య చంద్రారెడ్డి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి వేద పాఠశాల సందర్శించారు. దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామం సంకీర్తన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం శ్రీ మూలరాముల పూజలు నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచార్యులు, రవిచారి, రమేష్‌చారి, అరవిందరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి



**నిజాంపేట్, డిసెంబర్ 11(జనంసాక్షి) :** నిజాంపేట్ మండలంలోని నాగానికుంట తండా పంచాయతీ పరిధిలోని సేకలికుంట తాండకు చెందిన జ్యోతి తండ్రి బాబుసింగ్ కు సీఎం సహాయ నిధి చెక్కు 2 లక్షలు ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పతకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల.."నిర్వహణపై అభ్యంతరాల స్వీకరణ"..!

- **మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్**



**న్యాల్ కల్, డిసెంబర్ 11, (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ నెల12, గురువారంన, ఉదయం11:30 గంటలకు న్యాల్ కల్ లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, అభ్యంతరాల స్వీకరణకై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కౌలాస్ రాజశేఖర్ తెలిపారు. 2024 గ్రామ పంచాయతీ ఎన్నికలను అనుసరించి పోలింగ్ స్టేషన్లు, వార్డులు, గ్రామ పంచాయతీల భారీగా ముసాయిదాను సిద్ధం చేశామన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే అనుమతి పొందిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు విధిగా హాజరై నేరుగా అభ్యంతరాలతో పాటు పలు సూచనలు, సలహాలను సైతం వారి వద్ద నుండి స్వీకరించడం జరుగునుందన్నారు. ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ తెలిపారు.

# చదువుకుంటే మంచి భవిష్యతు ఉంటుంది

- **జిల్లా సంక్షేమ అధికారిని సునంద.**





**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 11 జనం సాక్షి:** చదువుకుంటే మంచి భవిష్యతు ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లలని తప్పకుండ పాఠశాలకు పంపాలని జిల్లా సంక్షేమ అధికారిణి సునంద సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్ ఆదేశాల మేరకు జెడ్పీ హెచ్ ఎస్ ఎర్రవల్లి లో పదవ తరగతి పిల్లలకు కెరీర్ ప్లానిన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య దశ నుంచే లక్ష్యాలను పెట్టుకొని చదవాలని అన్నారు. అలానే 14 ఏళ్ళలోపు బాల బాలికలు తప్పనిసరిగా బడిలో ఉండాలని, వారి చేత పనులు చేయిస్తే చట్టమైన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం మిడ్ డే మీల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ నరసింహా, డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ జ్యోత్స్న, హెడ్ మాస్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను
# 14, 15 తేదీలలో జయప్రదం చేయండి




**అచ్చంపేట డిసెంబర్ 11, (జనంసాక్షి):** సిపిఎం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు రైతులు కార్మికులు యువకులు నిరుద్యోగులు, మహిళలు సిపిఎం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు కోరారు. అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ అధ్యక్షత వహించారు. ఆ సందర్భంగా జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. 2021 వ సంవత్సరంలో కల్వకుర్తి పట్టణంలో జరిగిన రెండో మహాసభ నుంచి ఈ మహాసభ వరకు మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన ఉద్యమాలు పోరాటాలు కృషి వాటన్నిటిని సమీక్ష చేసుకొని ఈ మహాసభ నుంచి మళ్లీ వచ్చే మహాసభ వరకు చేయాల్సిన ఉద్యమ కార్యచరణలు ఈ మహాసభలలో రూపొందించబోతున్నామని వారు అన్నారు. ప్రధానంగా అచ్చంపేట నాగర్ కర్నూల్ వనపర్తి ప్రాంతాల మీదుగా రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసే దానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వే నిర్వహించి రైలు మార్గాన్ని ఏర్పాటు చేసే అంశం పైన మహాసభలలో చర్చించబోతున్నామని వారు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ హెూదా కేంద్ర ప్రభుత్వం కల్పించాలని ఆ తీర్మానాన్ని కూడా మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని నల్లమల్ల ప్రాంతం ప్రపంచంలోనే పేరుగాంచిన అటవీ వనరులు ఉత్పత్తులు ఉన్నటువంటి ఈ ప్రాంతంలో పరిశ్రమలకు నిలియంగా ఉన్నటువంటిది పరిశ్రమలు కల్పించకుండా పాలకులు చేస్తున్న నిర్లక్ష్యంపై మహాసభలలో చర్చించిఎదురు బొంగు పరిశ్రమలు కల్పించి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాల పట్ల కూడా మహాసభలలో చర్చిస్తామని సిపిఎం పార్టీ జిల్లా మహాసభలో రెండు రోజులు జరుగుతున్నాయి.

# ప్రమాదకర..”గుంతలకు మరమ్మత్తులు”..!



**న్యాల్ కల్, డిసెంబర్ 11, (జనంసాక్షి) :** జహీరాబాద్ – బీదర్ రోడ్డు, న్యాల్ కల్ మండలంలోని కర్ణాటక సరిహద్దు వరకు అత్యంత పెను ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మరమత్తుల పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గత రెండు రోజులుగా సంబంధిత అధికారుల పర్యవేక్షణలో తారు రోడ్డుపై ప్రమాదకరంగా మారిన వందలాది గుంతలకు మరమ్మత్తులు చేపడుతున్నారు. ప్రమాదాల నివారణకు అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నారు. రోడ్డు అత్యంత పెను ప్రమాదకరంగా మారడంతో రెండు మాసాల క్రితం జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో 9గురు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. ఎట్టకేలకు కొత్తూరు (డీ), న్యాల్ కల్ మండల పరిధిలోని నారింజ ప్రాజెక్టు, మిర్జాపూర్ (బి), గంగ్వార్ కూడలి, గంగ్వార్ దర్గా, మామిడిగి, గణేష్ పూర్, గ్రామాల శివారు పరిధిలోని రోడ్డుపై ఏర్పడ్డ వందల సంఖ్యల గుంతల్లో కంకర, తారు వేసి మరమ్మత్తులు చేపడుతున్నారు. సంవత్సరాల తరబడి ప్రధాన రోడ్డుకు కనీస మరమ్మతులు చేపట్ట లేకపోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు అనునిత్యం నానా అవస్థలు పడేవారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించే పరిస్థితి నెలకొనేది. ఎట్టకేలకు మరమ్మత్తులు చేపట్టడంతో ప్రయాణికులు, వాహనచోదకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చేపడుతున్న మరమ్మత్తుల పనులను నాణ్యతగా చేపట్టాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరారు.

## ఇల్లీగల్ దందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- **కొల్చారం ఎస్ఐ మహ్మద్ గౌస్**

**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్11, (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల చుట్టుపక్కల ఉన్న గెస్ట్ హౌస్‌లు, రెస్ట్ రూముల్లో ఇల్లీగల్ దందాలు నిర్వహించినట్లయితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ హెచ్చరించారు. ఇటీవల పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని కురువ గడ్డపై ఉన్న రెస్ట్ రూములో హైటెక్ జూదం( క్యాసినో సైన్స్ ) ఆడుతూ 11 మంది తో పాటు 12 లక్షల రూపాయల విలువైన క్యాసినో కైన్స్, నగదు లభ్యమైంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల సమీపంలో ఇలాంటి దందాలు జరుగుతుండడం పోలీస్ డిపార్ట్మెంట్ అవ మానకరంగా భావించగా, దేవస్థానానికి వచ్చే భక్తులు సైతం కంగుతిన్నారు. దాంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ రెస్ట్ హెూములు, గెస్ట్ హౌస్ ల యజమానులతో బుధవారం మీటింగ్



నిర్వహించారు. సీసీ కెమెరాలు పెట్టడమే కాకుండా, ప్రతిరోజు ఇక్కడకు వచ్చే వారి యొక్క వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలని తెలియజేశారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఎస్ఐ హెచ్చరించారు.

## ఈనెల 14న జాతీయ లోకాదాలత్




**జిన్నారం డిసెంబర్ 11, (జనంసాక్షి) :** గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ 14న జాతీయ లోకదాలత్‌లో బాధితులు సమస్యను పరి ష్కరించుకోవాలని తెలిపారు.

## వినూత్నంగా
## భగవత్ గీతా జయంతి

- **ధనుర్మాస ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ**

**చేర్యాల డిసెంబర్ 11, (జనంసాక్షి) :** ప్రతీ మనిషి ఎలా జీవించాలో కూడదో అందరిలో నిద్రాణమై ఉన్న అంతర్గత శక్తి సామర్థ్యాలను తట్టి లేపి బాధ్యతను తెలిపేదే మన భగవద్గీత అని ఇది ప్రపంచం లోని సర్వ మానవాళికి చెందినదని శవాల దగ్గర పెట్టేది కాదు అని మనిషి శవం అయ్యేలోపు తప్పక చదవాల్సిందే నని, చనిపోయాక కూడా బతకడం ఎలాగో నేర్పేదే భగవద్గీత అని భగవద్గీత విష్ణు పారాయణ ఆచార్యుడు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ



పరిచారక అర్చకులు రాజు స్వామీ అన్నారు. భగవత్ గీత పుట్టి 5164 సంవత్సరాలు అయినందున ఈ ప్రపంచం లో ఒక పుస్తకానికి పుట్టిన రోజు జరిపే అత్యంత గొప్ప సంస్కృతి కేవలం హైందవ సమాజానిదే నని అన్నారు. ఈ నెల16 ఉదయం ధనుర్మాసం అరంభంవుతుందనీ జనవరి 10 నాడు ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భక్తులు తరించాలని అన్నారు. ఈ ఆవిష్కరణలో హరికిషన్, రామూర్తి, లక్ష్మి, హరినా, సరస్వతి, కుమార్, భద్రయ్య, రాంప్రకష్, పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయి



- **మండల స్పెషల్ ఆఫీసర్ కాంతమ్మ**

**మల్దకల్ డిసెంబర్11, (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడల పోటీలసందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ సీఈవో కాంతమ్మ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని,శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయి అని, బాల,బాలికలు విద్యతో పాటు మిగతా రంగాల్లో కూడా రాణించాలని క్రీడారంగంలో ఉన్నటువంటి అన్ని అవకాశాలను వినియోగించుకొని జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. పిఎసిఎస్ చైర్మన్ ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఉత్తేజాన్నిస్తాయని, విద్యార్థులందరూ విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆశించారు.గతంలో మాదిరి ఈ సంవత్సరం కూడాఎమ్మెల్యే తో మాట్లాడి వేరే గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉండే క్రీడాకారులను గుర్తించటానికి సీఎం కప్ నిర్వహిస్తున్నామని విద్యార్థులందరూ క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జుబేర్ అహ్మద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నందికర్, మాజీ సర్పంచ్ యాకోబు, ఎంపీఓ రాజశేఖర్, ఎల్కూరు ప్రధానోపాధ్యాయులు బికే రమేష్, డివైఎస్ఓ బిఎస్ ఆనంద్ఎస్జీఎఫ్ సెక్రటరీ జితేందర్, ఫిజికల్ డైరెక్టర్స్‌సుహాసిని, రత్నమాల, ఆనంద్, రజనీకాంత్, రాజేశ్వరి, పాల్గొన్నారు. క్రీడల అనంతరం జిల్లాస్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు.

## వేణు గోపాల స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు శ్రీకాంత్ ఆచార్య కి జ్యోతిష్య బ్రహ్మ పురస్కారం



**కృష్ణ డిసెంబర్ 11, (జనంసాక్షి) :** ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో అమెరికన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ యొక్క ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ చీఫ్ కన్సల్టెంట్ బుధవారం రోజున తిరుపతిలో గల మహతి ఆడిటోరియంలో నిర్వహించిన జ్యోతిష్య సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు రంగాచార్యులు, జ్యోతిష్య శాస్త్రం పై పలు విషయాలు తెలియజేశారు, కృష్ణ మండలం కున్సీ గ్రామ శ వేణుగోపాల దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ శ్రీకాంతాచారి గారికి జ్యోతిష్య బ్రహ్మ అనే పురస్కారంతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో శ్రీకాంతచారి మాట్లాడుతూ గీతా జయంతి పురస్కరించుకుని జ్యోతిష్య శాస్త్రము సెమినార్ నిర్వహించడం. ఎంతో ఆనందంగా ఉందని. రాబోవు రోజుల్లో జ్యోతిష్య శాస్త్రం పై పరిశోధన జరిపి సామాన్య ప్రజలకు సేవ చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో జ్యోతిషపండితులు,వాస్తు పండితులు అర్చకులు, కార్య నిర్వాహకులు నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలు సంఘటితంగా పని చేయాలి

- **మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**వనపర్తి,డిసెంబర్11 (జనంసాక్షి):** కార్మిక సంఘాలు సంఘటితంగా పని చేసి తమ హక్కులను సాధించుకోవాలని మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం అనుబంధ ఆటో యూనియన్ అధ్యక్షులు తాత రాములు బుధవారం మాజీ ఎంపీ రావుల సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోల యజమానులు డ్రైవర్లు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉంటారని, ప్రయాణీకుల పట్ల ఆప్యాయత చూపాలని కోరారు. ఆటోలు పేద ప్రజల ప్రయాణ సాధనాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని అన్నారు. కార్మిక సంఘాలు సామాజిక సేవల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారముతో మీ సంఘ అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్ ,నాయకులు నీలస్వామి, సయ్యద్ జమీల్,శ్రీనివాస్ గౌడ్, ముద్దసర్,అమరేందర్,యాదయ్య సాగర్,బాలయ్య, ఆటో యూనియన్ సభ్యులు అనిల్, శివ,పాషా,హాఫీజ్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

• గాయపడిన జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలి



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 11:** హైదరాబాదులోని జన్ పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధులపై మంచు మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జర్నలిస్ట్ గణేష్ తివారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అయన మాట్లాడుతూ.. విధులలో భాగంగా ఏదైనా ప్రశ్నిస్తే సంబంధిత ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇంట్లో వారి పై ఉన్న కోపాన్ని మీడియా ప్రతినిధులపై చూపించడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే మీడియాపై భౌతికంగా దాడులకు పాల్పడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సేవ్ జర్నలిజం అంటూ నినాదం తెలిపారు. దేశానికి నాలుగవ మూల స్తంభం అయిన జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమని ప్రశ్నించారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భగవద్గీత ప్రపంచానికే ఆదర్శం..



• అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు

•గుప్త ఘనంగా గీత జయంతి వేడుకలు

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 11 :** మార్గశిర శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల- ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో గీత జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణభగవానుడిని పుష్పాలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా సుప్ర భాతసేవ నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులు భజన, సంకీర్తన నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి సన్నిధిలో సామూహిక భగవద్గీత పారాయణం చేశారు. ప్రతి ఆదివారం సాయకాలం దొడ్డెని రాజిరెడ్డి, అల్లాడి జగదీశ్వర్, శ్రీమల్ రవీందర్, పోలోజు వెంకటాద్రి మొదలగు వారు గీతా పారాయణం నిర్వహించుచున్నారు. ఈ మేరకు విశ్రాంత ఉపాధ్యాయులు తౌట రామాంజనేయులు భక్తులకు భగవద్గీత విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ.. భగవద్గీత మానవాళికి జ్ఞానాన్ని ప్రసాదించే అద్భుతమైన గ్రంథం అన్నారు. గీతా పఠనం ద్వారా మానసిక వికాసం కలిగి మోక్షసాధనకు మార్గం సుగమమం అవుతుందని వివరించారు. భగవద్గీత ప్రపంచానికే ఆదర్శప్రాయమైన గ్రంథమన్నారు. గాంధీజీని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ గీతను పఠించాలని అయన కోరారు. విద్యార్థులు చిన్నప్పటినుంచి గీతా పఠనాన్ని అలవర్చుకుంటే అనుకున్న స్థాయికి చేరుకోగలుగుతారని చెప్పారు. గీత పారాయణంలో పాల్గొన్న భక్తులకు జ్ఞాపికలు, తీర్ధ ప్రసాదలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**నిజాంపేట్ డిసెంబర్ 11, (జనంసాక్షి) :** నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు ఆర్‌బిఎస్ వైద్య సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వైద్య పరీక్ష నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సుధారాణి, ఫార్మసిస్టు మధుకర్, ఏఎన్ఎం స్వప్న, ఆధ్వర్యంలో పాఠశాలలోని 65 మందికి రక్తహీనత హిమోగ్లోబిన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు.

# గ్రూప్-2 రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

• బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడ జరుగుతుంది

• ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దు

• జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 11, (జనం సాక్షి):** గ్రూప్ -2 రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాటు చేశాం... బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది... ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని జిల్లా ఎస్పీడీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డ్ నియమావళి మేరకు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్‌లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు, గ్రూప్-2 రాత పరీక్ష బయోమెట్రిక్ పై జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్.పి ఎస్.మహేందర్, మెదక్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కె.ఉస్సేన్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఈ నెల 15,16న నిర్వహించబోయే గ్రూప్-2 రాత పరీక్ష బయోమెట్రిక్ పై శిషణ కార్యాక్రమం నిర్వహించారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు వీలుగా అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందుగానే (ఉదయం 9 గంటలకు) పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరనీ, సెల్‌ఫోన్లు, వాచ్‌లు (చేతి గడియారాలు) ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి ఎవరు తీసుకురాకూడదని తెలిపారు. మెయిన్ గేట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోనికి అభ్యర్థులు చీఫ్ సూపర్డెంట్ లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్



ఇన్విజిలేటర్లకు,మరియు ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. ఈ రాత పరీక్ష పూర్తిగా రీజినల్ కో-ఆర్డినేటర్ మెదక్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.కె.ఉస్సేన్, నోడల్ ఆఫీసర్ జిల్లా అదనపు ఎస్.పి.ఎస్.మహేందర్, పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్ మధుసూదన్ గౌడ్, సి.ఐ డి.సి.ఆర్.బి, బయోమెట్రిక్ సాంకేతిక నిపుణులు అనిల్ కుమార్ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నావారి దృష్టికి తీసుకువచ్చి వారి సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపర్ండెంట్లు, అబ్జర్వర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**చేర్యాల డిసెంబర్11, (జనంసాక్షి)** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఎండి మోహినద్దీన్ (45) గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు సంతాపం ప్రకటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు.

## సీఎం కప్ ఆట పోటీలు ప్రారంభం...





**చిలప్ చేడ్/డిసెంబర్/జనంసాక్షి :** మండలంలో సీఎం కప్ ఆట పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో ఆనంద్ ఆయా గ్రామాలలోని విద్యార్థులు యువకులు సీఎం కప్ప ఆట పోటీలలో భారీగా పాల్గొన్నారు ఆట పోటీలో పాల్గొన్న యువకులకు అధికారులు కరాచలనం చేస్తూ ఆట పోటీలను ప్రారంభించారు ఈ ఆట పోటీలలో ఎంపీడీవో ఆనంద్ తాసిల్దార్ ముసాదిక్ ఎంఈఓ విటల్ వాలీబాల్ కబడ్డీ ఆటలతో ఆటలు ప్రారంభించారు.

## వీపనగండ్ల మండల టీ.ఎస్ యు.టి.ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక



**వీపనగండ్ల, డిసెంబర్ 12, (జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ వీపనగండ్ల మండల నూతన కమిటీని బుధ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యు.టి.ఎఫ్ మండల సమావేశం అనంతరం టీ.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బక్కన్న, అధ్యక్షులుగా రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, రోహిణి, ప్రధాన కార్యదర్శిగా స్వామి, కోశాధికారిగా దేవేందర్,కార్యదర్శులుగా శ్రీనివాసులు, రంజిత్, శ్రీలత, రాములు,గోవింద నాయక్, వనిత, రవి సుస్మిత, తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ గౌడ్, బలరాం, తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... మండల పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యల పైన ఉద్యమిస్తామని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామని తెలిపారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

• స్పెషల్ ఆఫీసర్ సంతోష్ రావు

• ఎంపీడీవో కృష్ణయ్య



**ఊర్కొండ డిసెంబర్ 11, ( జనంసాక్షి ) :** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సిఎం కప్ మండల స్థాయి క్రీడపోటీల ఎంపికలను బుధవారం ఊర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సంతోష్ రావు,ఎంపీడీవో కృష్ణయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారిలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో పతకాలు సాధించేందుకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. అండర్-14,16,18,20, బాలురు, బాలికల విభాగాల్లో నిర్వహించిన ఎంపికలో మండలంలోని మాధారం, ఊర్కొండ, కెజీబీవీ, రాచాలపల్లి, ఎంజేపి ఊర్కొండపేట, వెంకట బలరామయ్య పాఠశాలల విద్యార్థులు దాదాపు 150మంది పాల్గొన్నారు. ఖోఖో, కబడి, వాలిబాల్, బాలురు, బాలికలు 76 మంది, అథ్లెటిక్స్ చాంపియన్కు 36 మంది, జిల్లాస్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16 వ తేది నుండి డిస్ట్రిక్ లెవెల్ ప్రారంభం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ రామకోటి, ఎంఇఓ మురళీ మోహన్, ఎంపీ ఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం,, పీడీ జగన్, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు వహెూదొద్దీన్, జహిర్, కైసర్, షాకేర్, విద్యార్థులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# గ్యారంటీల గారడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...!



**హుస్నాబాద్ (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా గారడి చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా 6 గ్యారంటీల వైఫల్యాలను ప్రశ్నిస్తూ అంబేద్కర్ చౌరస్తా లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ గ్యారంటీల గారడి పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై ఆరు గ్యారంటీల అమలు పై ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. కేవలం కొంతమంది కుటుంబాలకు మాత్రమే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించిందన్నారు. కొత్తకొండ తో పాటు ఇందుర్తి లను మండలాలు చేస్తాఅని ఇప్పుడు వాటి ఉసేత్తడం లేదన్నారు. ప్రాజెక్టులో భాగంగా గతంలో భూములు కోల్పోయిన వారికి మళ్ళీ తిరిగి ఇప్పిస్తా అని మాట ఇచ్చారన్నారు. అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్‌ను ఎన్నికల సమయంలో మొదటి హామీని కరీంనగర్ లో కలిపేందుకు చర్యలు తీసుకోకపోతే సంక్రాంతి తర్వాత ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజా సమస్యల పక్కనపెట్టి కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుందన్నారు. ఈ కార్నర్ మీటింగ్ లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల రావు ఓబిసి మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ రూరల్ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్ అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి కోహెడ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం సైదాపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ నాయకులు గోపాల్ రెడ్డి మడక రవి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

**చిన్నశంకరంపేట:డిసెంబర్ 11(జనంసాక్షి):** పోగొట్టుకున్న మొబైల్ ట్రాక్ చేసి బాధితునికి మొబైల్‌ను అందజేసినట్లు స్థానిక ఎస్సై నారాయణ తెలిపారు.బుధవారం చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామానికి చెందిన రాజు ఫోన్ పోగొట్టుకున్నట్టు తెలిపారు. ఈ విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులుటెక్నాలజీ ఉపయోగించి, పోగొట్టుకున్న పోను పట్టుకొని బాధితుడికి మొబైల్ అందజేశారు.



## ఆర్థిక సాయం..అందజేత



**పాపన్నపేట, డిసెంబర్ 11, (జనంసాక్షి):** ఇటీవల అర్కెల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు బేగరి యేసోబు గుండెపోటుతో మరణించాడు. కాగా బుధవారం వారి కుటుంబానికి మండలం లోని తోటి కార్మికులు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘము జిల్లా కార్యదర్శి ఆసిఫ్, అరవింద్, విట్టల్, నగేష్, దుర్గేష్, మోహన్, లక్ష్మణ్, మల్లేష్, శేఖర్, గోపాల్ ఉన్నారు.

## సెలవుదినం కై..పోస్ట్ కార్డు ఉద్యమం



**పాపన్నపేట,డిసెంబర్ 11(జనంసాక్షి):** ఫిబ్రవరి 15ను సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నాడు సెలవుదినం గా ప్రకటించాలని బంజారా సేవాలాల్ నాయకులు రాజు నాయక్,పూల్ సింగ్ నాయక్,రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా బుధవారం పాపన్నపేటలో పోస్ట్ కార్డు ఆవిష్కరించారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తామన్నారు.

## చరవాణీలు..అందజేత

**పాపన్నపేట,డిసెంబర్ 11(జనంసాక్షి):** మొబైల్ ఫోన్ చోరీకి గురైన వెంటనే ప్రజలు స్థానిక ఠాణాలో తక్షణమే ఫిర్యాదు చేయాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో ఫోన్ లు పోగొట్టుకున్న ఇద్దరు బాధితులు రాజేష్ గౌడ్,రామకిషన్ ల రెండు చరవాణి లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసి బుధవారం వారికి ఠాణాలో అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఇందులో భాగంగా కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్,ప్రవీణ్,నర్సింలు కిషన్,యాదగిరి తదితరులు ఉన్నారు.




## పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్11, (జనంసాక్షి ):** మెదక్ జిల్లాలోని నిజాంపేట మండలం నందిగామలో మూడు రోజుల క్రితం గుండెపోటుతో కట్ట లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. హావేలి ఘనపూర్ మండలం రాజీపేట్ గ్రామ గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు కొనింటి లక్ష్మీనారగౌడ్ ఇటీవల మరణించిన విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే హవేలీ ఘనాపూర్ మండల్ బురుగుపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొల్లూరి కిష్టయ్య ఆకస్మికముగా చనిపోయారు. వారి కుటుంబానికి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి బూరుగుపల్లి పార్టీ ముఖ్య పాల్గొన్నారు.

## పలువురికి ఆర్థిక సాయం అందజేసిన లీలా గ్రూప్ చైర్మన్



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 11, (జనంసాక్షి ):** మెదక్ జిల్లాలోని రామాయపేట మండలం కోమటిపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ పై నుంచి పడిన విద్యార్థిని గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ బుధవారం విద్యార్థినికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. నిజాంపేట్ మండల్ బచ్చు రాజ్ పల్లి గ్రామంలో చిమ్మనమైన శంకర్- నవీన, చిమ్మనమైన మల్లేశం- మణెమ్మ దంపతుల కూతురు పెళ్లికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు పడమటి రాజు చిమ్మరమైన రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే నందిగామ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ విలేకరి ప్రభాకర్ అమ్మ నాలుగు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ప్రభాకర్ ను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చల్మెద గ్రామంలో డప్పు సుశీల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబానికి 5000 రూపాయలు, 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు మాజీ తాజా ఎంపీటీసీ బాల్ రెడ్డి, మహేష్, రమావత్ రాజు, రాజు నాయక్,జి. శ్రీనివాస్ నాయక్, సామ్య నాయక్, సురేష్ నాయక్, పరుశరాములు, సుకుమార్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** కంది మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. బుధ వారం నిర్వహించిన తేడా పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వాలీబాల్ అండర్ 18 బాలుర విభాగంలో చేర్యాల పాఠశాల ప్రథమ స్థానం సాధించగా కంది పాఠశాల ద్వితీయ స్థానం సాధించారు తృతీయ స్థానాల్లో నిలిచాయి. కబడ్డీ అండర్ 18 బాలికల విభాగంలో ఇంద్రకరణ్ పాఠశాల ప్రథమ స్థానం సాధించగా చర్యాల్ పాఠశాల ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. కోకోలో చర్యాల పాఠశాల ప్రథమ స్థానం సాధించగా వద్దేనగూడ తండా పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచింది.

## న్యాల్ కల్ మండల..
## "తపస్ అధ్యక్షుడిగా పీ. కృష్ణ"..!

**న్యాల్ కల్, డిసెంబర్ 11, (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) న్యాల్ కల్ మండల అధ్యక్షుడిగా పీ.కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మామిడిగి గ్రామంలో తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మామిడిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా హిందీ పాఠ్యాంశం బోధించే ఉపాధ్యాయుడు పి.కృష్ణను అధ్యక్షుడిగా,న్యాల్ కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల పాఠ్యాంశం బోధించే స్కూల్ అసిస్టెంట్ కే.రామును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జూలై 2024లో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల కారణంగా అప్పటి కార్యవర్గంలో పలువురు బదిలీపై వెళ్లడంతో తాజాగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తపస్ శ్రేణులు శేఖర్, విజయ్ కుమార్, తుకారం, తుక్కప్ప, సంజీవ్ కుమార్, పాల్గొన్నారు.





## అదుపుతప్పి సిమెంటు వ్యాన్ బోల్తా



ఉర్కొండ డిసెంబర్ 11, (జనంసాక్షి):మండల కేంద్రానికి సమీపంలోని కొత్త కాటన్ మిల్లు దగ్గర జడ్చర్ల కల్వకుర్తి జాతీయ రహదారిపై సిమెంట్ వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. ఊరుకొండ నుండి కల్వకుర్తికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో వ్యాన్‌లో డ్రైవర్ ఒక్కడే ఉన్నారు. స్వల్ప గాయాలయ్యాయి. బోల్తా పడిన సమయంలో రహదారిపై భారీ వాహనాలు రాకపోవడంతో భారీ ప్రమాదమే తప్పింది. వాహనదారులు డ్రైవర్ని బయటికి లాగారు.

## మల్దకల్ లో విష్ణు సహస్రనామ పఠనం




మల్దకల్ డిసెంబర్ 11, (జనంసాక్షి): మల్దకల్ శ్రీస్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వయంభు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కర్నూలు గోకులం గోదా విష్ణు పరివార్ బృందం చేత విష్ణు సహస్రనామ పఠనం, విశ్వహిందూ పరిషత్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గీతా ప్రవచనాలు శౌర్యదివస్ కార్యక్రమాలు జరిగినవి. ఇందులో పట్వారి అరవిందరావు, జోషిరవి, బాదం శ్రీనివాసులు, మనసాని నాగరాజు, ఇల్లూరు గంగాధర్, పళ్ళ వెంకటేష, నరహరి శ్రీనివాసులు, బాదరాజు, గనేకల్ వీరేష్, ఇల్లూరు అశోక్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ పగిలి వృధాగా పారుతున్న నీరు



గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 11 (జనంసాక్షి): గద్వాల పట్టణంలోని నది అగ్రహారం రోడ్డులో గల పిజెపి కెనాల్ దాటిన తర్వాత కరెంట్ ఆఫీస్ ఎదురుగా లేట్ శేషన్ గౌడ్ సమాధి కాంపౌండ్ నందు తాగునీటి పైప్లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నాయని మాజీ కౌన్సిలర్లు సరస్వతి రామన్ గౌడ్, అరుణ సూర్య గౌడ్లు అధికారులకు సూచించారు. నీరు మడుగుల నిలిచి కలుషితం అవుతున్నాయని గతంలో కూడా అధికారులకు తెలిపామని అన్నారు. వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్ స్పందించి పైపులైన్ లీకేజీ సరి చేయించి నీరు వృధా కాకుండా చేయాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి స్వాముల ఇరుముడి కార్యక్రమం



చారకొండ, డిసెంబరు 11, (జనంసాక్షి): మండల కేంద్రంలో ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ మాలదారులు కుటుంబ సభ్యులు, బంధువులతో ఆంజనేయ స్వామి దేవాలయంలో పండుగ వాతవరణం నెలకొంది. మాలదారులు 41 రోజులు నియమ నిష్టలతో దీక్ష చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో 12 మంది మాలదారులు ఇరుముడి కట్టుకొని మద్దిమడుగు ఆంజనేయస్వామి దర్శనానికి బయలు దేరారు. చారకొండకు చెందిన 6 మంది మాలదారులు పాదయాత్రగా మద్దిమడుగు తరలివెళ్లారు. మండల కేంద్రానికి చెందిన కేశమోని మధుగౌడ్ దంపతులు అన్నదానం చేశారు. కార్య క్రమంలో మాలదారులు రవినాయి, శివ, దేవేందర్, కొండల్, అంజి, రమేష్, కృష్ణ, జీవన్, బాలకోటి, ఎర్ర రఘువరన్ , నాగేష్ పాల్గొన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు




మక్తల్ డిసెంబర్ 11, (జనంసాక్షి): ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమైన, పూజనీయమైన గ్రంథం భగవద్గీత అని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి అన్నారు. మక్తల్ పట్టణంలోని శ్రీ సత్య సాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు నిర్వహించారు. భగవద్గీత గ్రంథమునకు, గీతను ఉపదేశిస్తున్న శ్రీకృష్ణుని, అర్జునుని చిత్రపటమునకు ఘనంగా పూజలు నిర్వహించి శ్లోకాలు ఆలపించారు. విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఆదర్శనీయము మరియు పూజనీయమైన గ్రంథము, భగవద్గీత అని, సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు అర్జుననికి చెప్పినవి మాటలు కావని అవి భగవాన్ శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞాన గుళికలని అన్నారు. మానవ జీవితాదర్శమంతయు ఒక్క క్షణంలో శ్రీకృష్ణ పరమాత్మ ద్వారా తెలిపివేయబడినదని అన్నారు. ఉపనిషత్తులనే తోటలో నుండి ఆధ్యాత్మిక సత్యములనే పుష్పములను ఏర్చి కూర్చిన మాలయే భగవద్గీత అని, దైవత్వాన్ని పొందిన మొట్టమొదటి ధార్మిక గ్రంథం భగవద్గీత అన్నారు. స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్, అరవింద యోగి, ఆచార్య వినోబాభావే, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ఎందరో మహనీయులు భగవద్గీతను అనుసరించి చరితార్థులు అయ్యారని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వల్ల ఉత్తమమైన వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి పెంపొం దుతాయని అన్నారు. అనంతరం గీతా జయంతి సందర్భంగా భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థులు అందరికీ బహుమతులు, ప్రశంసా పత్రాలు, భగవద్గీత పుస్తకాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార ప్రముఖ్ జుట్ల హనుమంతు, బజరంగ్ దళ్ జిల్లా సాప్తాయిక్ మిలన్ ప్రముఖ్ పసుపుల భీమేష్, ప్రఖండ ప్రముఖ్ బి.రాహుల్ డి. భాస్కర్ రెడ్డి, కురుమయ్య, మూర్తి, రామాంజనేయులు, అక్షయ్ నాగరాజు, నందీశ్,శ్రీ మలయాళ స్వామి భక్త బృందం సభ్యులు కొలిమి రాములు, మనసాని వెంకటేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మనిషికి మార్గదర్శి భగవద్గీత

- ఘనంగా గీత జయంతి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి): సమాజంలో ఆధ్యాత్మికం జ్ఞానం లౌకికంతో నడుచుకోవడానికి భగవద్గీత మార్గ దర్శకమని ప్రతిఒక్కరు భగవద్గీత పఠనాన్ని అలవర్చుకోవాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకుడు భగవద్గీత ప్రచారకులు గోవర్ధన్ శారి అన్నారు బుధవారం సద్గురు అవధూత నర్సింహా స్వామి వారి మఠం లో ఎస్పి బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గీత జయంతిని వైభవంగా నిర్వహించారు అంతకుముందు శ్రీకృష్ణ పరమాత్ముని చిత్రపటానికి భగవద్గీత గ్రంథాలకు పూజనిర్వహించి గీతప్రచారకులు గోవర్ధన్ శారిని పూల మాల శాలువా తలపాగ తోస త్కరించి మిఠాయిలను పంపిణి చేశారు



ఈకార్యక్రమంలో ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి మఠం కమిటి ఉపాధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ కళ్యాణి బాల్ చందర్ దేవదత్త డగె సంగనర్సింహులు కిరణ్ లాండ్గే నాగరాజు అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కుంటను ఆక్రమించిన అధికార పార్టీ నాయకులు

- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులు నిద్రపోతున్నరా?
- మక్తల్ కుమ్మరి మన్ను కుంట ఆక్రమణపై విచారణ చేయాలి.
- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్.

మక్తల్ డిసెంబర్ 11 (జనంసాక్షి): అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ కుంటలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడుతున్నారని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. మక్తల్ పట్టణంలోని కుమ్మరి కుంట సర్వే నంబర్ 947లో గల 3-10 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణపై బుధవారం మక్తల్ తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరి అండతో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని ప్రశ్నిం చారు. అధికార పార్టీ అండతో రాజకీయ నాయ కులు ప్రభుత్వ భూములను, కుంటలను ఆక్రమి



స్తుంటే రెవెన్యూ అధికారులకు కనీస సోయిలేద న్నారు. కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేసిన వ్యక్తులపై విచారణ జరిపి, సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జ్ పోలెం వెంకటయ్య, బీఎస్పీ నాయకులు రాము ముదిరాజ్, గౌతం, వెంకటయ్య, అజయ్ కుమార్, ఎర్రకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

## సిపిఎం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి

చారకొండ, డిసెంబర్ 11 (జనంసాక్షి): అచ్చంపేట పట్టణంలో ఈ నెల 14 15 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని చారకొండ మండలం జూపల్లిలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి మాట్లాడుతూ జిల్లా మహాసభలలో మూడు సంవత్సరాల కాలంలో చేసిన గత కార్యక్రమాలపై సమీక్ష జరిపి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని, రైతుల కార్మికుల, మహిళల, ప్రజా సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి సన్నద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు. అచ్చంపేట పట్టణంలో ఈ నెల 14న భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్య దశ వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ హాజరవుతున్నారు. మండలంలోని కార్మికులు,




రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 14, 15 తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయగలరని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధు, శేఖర్, లింగం, రైతులు కూలీలు, తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : మధుయాష్కీ గౌడ్



**ఎల్‌బి నగర్ డిసెంబర్ 11(జనం సాక్షి) :** సీనియర్ సిటిజన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్క) తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ సందర్భంగా వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి సీనియర్ సిటిజన్స్‌తో మధు యాష్కీ మాట్లాడారు. ఆర్టీసీ బస్సులలో 30% చార్జీలతో సీనియర్ సిటిజన్స్ కు రవాణా సదుపాయం కల్పించే విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఇప్పటికే మాట్లాడానని, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించి సానుకూల నిర్ణయం తీసుకునేలా చూస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్ పొందుతున్న పింఛన్ పై ఆదాయపు పన్ను వసూలు తమకు భారంగా మారిందని ప్రతినిధులు వివరించగా... పింఛన్ పై ఇన్ కమ్ టాక్స్ విధింపు పై విషయం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున అన్ని పార్టీల ఎంపీలను కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం పార్లమెంటు జరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఎంపీలకు చేయాలను కలవాలని సూచించారు. ఓపీ సేవలకు హెల్త్ కార్డులు వర్తించకపోవటం తదితర సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని అసోసియేషన్ ప్రతనిధులు పేర్కొనగా.. ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు.

## జోరుగా అక్రమ నాపరాతి దందా స్పందించిన తహశీల్దార్


జనంసాక్షి

జోరుగా అక్రమ నాపరాతి దందా..

**బషీరాబాద్,డిసెంబర్ 11 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో క్యాద్గిరా,జీవన్గి,కోర్వి చేడ్, ఎక్మెయి గ్రామ శివాలో నాపరాతి గనుల అనుమతులు తీసుకోవాలని తహశీల్దార్ వై.వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంలో తహశీల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా నాపరాతి గనులో హిటాచి,జెసిబి,లారిలతో, ట్రాక్టర్లతో నాపరాతులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ప్రభుత్వ సొమ్మును గండి కొడుతున్నారని,పత్రికలలో శీర్షికలు రావడంతో నాపరాతి గనులను పరిశీలించడం జరిగింది. గనులలో ఎలాంటి వాహనాలు,నాపరాతి మిషిన్లు లేవని,నాపరాతి గనుల యజమానులు మైనింగ్ అధికారుల అనుమతులు తీసుకోవాలని,లేని పక్షంలో వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వై.వెంకటేష్ తెలిపారు.

## పల్లకి సేవలో ఊరేగిన స్వామివారు



**మల్దకల్ డిసెంబర్ 11(జనం సాక్షి) :** మల్దకల్ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారంరాత్రి గ్రామంలో స్వామివారిని పల్లకి సేవలోవ ంగళవాయిధ్యాల మధ్య అంగరంగ వైభవంగా స్వామి వారి పల్లకి సేవ, " పురవీధుల మీదుగా దశమి కట్టవరకు ఊరేగించడం జరిగింది. దేవస్థాన నిత్య తిమ్మప్ప స్వామి వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీజేపీ బైక్ ర్యాలీ,కార్నర్ మీటింగ్

### జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, జిల్లా అధికార ప్రతినిధిమీడియా ఇన్చార్జి పెద్దిరాజు

**వనపర్తి టౌన్ డిసెంబర్ 11(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన గత ఎన్నికల్లో 6 గ్యారంటీల మాటున ఇచ్చిన 420 అబద్దపు హామీల వైఫల్యాలపై 6 మోసాలు 66 అబద్దాల పేరిట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రేపు వనపర్తిలో నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, మొదటగా 7 మండలాలు పెబ్బేరు మున్సిపాలిటీ వారి మండలాలలో మండల పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఆయా మండలాలలోని గ్రామాలను కలుపుతూ మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకుంటుందని జిల్లా కేంద్రానికి సంబంధించిన బైక్ ర్యాలీతో కలిసి సాయంత్రం ఐదు గంటలకు మున్సిపల్ పురవీధుల గుండా చైతన్య రథం, మైక్ సౌండ్ సిస్టంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సాయంత్రం 6 గంటలకు రాజీవ్ చౌరస్తాకు చేరుకొని అక్కడ జరిగే కార్నర్ మీటింగ్ తో ముగుస్తుందని జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ జరిగే ఈ భారీ బైక్ ర్యాలీ మరియు కార్నర్ మీటింగుకు ముఖ్య అతిథులుగా జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు గారు పాల్గొననున్నారని నియోజకవర్గంలోని రాష్ట్ర జిల్లా మరియు మండల బూత్ కమిటీ నాయకులు తప్పనిసరిగా పాల్గొని బైక్ ర్యాలీ కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పేర్కొన్నారు.

## చిన్నంబావి ఎస్ఐగా జగన్ మోహన్ బాధ్యతల స్వీకరణ.

**చిన్నంబావి డిసెంబర్ 11 జనం సాక్షి:** చిన్నంబావి మండల నూతన ఎస్సైగా ఎం జగన్ మోహన్ బాధ్యతలు స్వీకరించారు. చిన్నంబావి మండల ఎస్సైగా పనిచేసిన పబ్బతి రమేష్ బదిలీ పై వెళ్ళాడు. ఆయన స్థానంలో నాగర్ కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో విఆర్ గా ఉన్న ఎం జగన్ మోహన్ చిన్నంబావి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై జగన్ మోహన్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు, పాల్పడకుండా శాంతిభద్రతల పరిరక్షణకై కృషి చేస్తానని అలాగే ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యువకులు డ్రగ్స్, గంజాయి కి దూరంగా ఉండాలని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కృష్ణ డిసెంబర్ 11 (జనం సాక్షి)** మండలం మురహరి దొడ్డి గ్రామానికి చెందిన కురువ కథలప్ప ఆదివారం నాడు ఉదయం ఇంట్లో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం పార్థు రెడ్డి పొలం మురాహరి దొడ్డి గ్రామ శివారు లో కథలప్ప అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉన్నాడు. అటుగా వెళుతున్న గొర్రెల కాపరులు చేసి సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు కతాలప్ప శవాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆస్పత్రికి తరలించారు. ఇట్టి విషయంపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయగా అతని తమ్ముడు కురువరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

## లారీని బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు దుర్మరణ



**ఊర్కొండ డిసెంబర్ 11 ( జనం సాక్షి )** లారీని ఢీకొని ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని రెవల్లి గేట్ వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ కి చెందిన రాం ప్రకాష్ (34) లవకుశ (35) ఇద్దరు వ్యక్తులు రోజు వారి ఫాల్సిలింగ్ పని ముగించుకొని మిడ్జీల్ వెళ్తుండగా,లారీ టైర్ పంచర్ అవ్వడంతో ఆగిఉన్న లారీని ఢీ కొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోవడం జరిగిందని అన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై పేర్కొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు




**నాగర్ కర్నూల్, ఆర్సీ, డిసెంబర్ 11(జనం సాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు కదం తొక్కారు. తమకు న్యాయం చేయాలని, తమ ఉద్యోగ జీవితాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు ఆందోళన చేపట్టారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. అందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత కలెక్టరేట్ దగ్గర రెండవ రోజు దీక్షను కొనసాగించారు. తక్షణం రెగ్యులర్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతబట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. కేజీబీవీ సీఆర్టీలు, సీఆర్పీలు, డీఎల్ఎంటీ, సీసీఓ, పీటీఐ, మెసెంజర్, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనకు తరలివచ్చారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన కొనసాగిస్తామని సమగ్ర శిక్ష జెఎసి జిల్లా అధ్యక్షుడు మురళి హెచ్చరించారు. వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు జై శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రరావు, రాజిరెడ్డి, విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, చిరంజీవులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

### స్తంభించిన విద్యా శాఖ కార్యకలాపాలు

### వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు సంఘీభావం



**చిన్నశంకరంపేట డిసెంబర్ 11 (జనంసాక్షి) :** తమ డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఉద్యోగులు బుధవారం సమ్మె రెండో రోజుకు చేరింది. జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో ఎంఆర్సి, కేజీబీవీ, యు ఆర్ ఎస్ భవిత సెంటర్లు డీఈఓ ఆఫీస్ ఎస్.టి.డి ఆఫీస్ లో పనిచేసే వివిధ కేటగిరీల ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు విధులు బహిష్కరించి కలెక్టర్ల కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించినట్లు జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు.ఈ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు కూడా సమ్మెకు మద్దతు ప్రకటించాయి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో ఎంఆర్సిలు డిఈఓ ఆఫీసులో విద్యాశాఖ కార్యకలాపాలు స్తంభించాయి కేజీబీవీ యు ఆర్ ఎస్ లలో విద్యాబోధనకు ఆటగంగలిగింది ఈ నేపథ్యంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పిడి నరసింహారెడ్డి హైదరాబాదులోని పాఠశాల విద్యాశాఖ ఆఫీసులో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాదగిరి ఝాన్సీ సౌజన్య తదితలతో చర్చలు ప్రారంభించారు. ఈ చర్చలు విఫలం కావడంతో సమ్మె మరింత ఉద్రిక్త జరిగింది. ఏడాది గడిచిన ఎలాంటి డిమాండ్లు నిలబెట్చలేదని మండిపడ్డారు తమ డిమాండ్లను తీర్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రుచి, శుచి, శుభ్రతకు కేరాఫ్ " ది ఓజి మండి రెస్టారెంట్

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ఎల్బీనగర్, డిసెంబర్ 11 (జనం సాక్షి )** భోజన ప్రియులకు రుచికరమైన ఆహారంతో పాటు శుచి, శుభ్రతకు కేరాఫ్ " ది ఓజి మండి రెస్టారెంట్‌ని మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో ఏర్పాటుచేసిన ది ఓజి మండి రెస్టారెంట్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి భోజన ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆర్.కె.పురం గ్రీన్ హిల్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో మంది బిర్యాని అందుబాటులోకి లేవని ఈ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అశ్విత్ రెడ్డి,వరుణ్, చైతన్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ దయతలిస్తే వచ్చింది కాదు



తన్నీరు హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఏనాడు జై తెలంగాణ అనలేదు. అమర వీరులకు నివాళులు అర్పించలేదు. ఉద్యమాల్లో ఏనాడు పాల్గొనలేదు. 100 ఎలుకల తిన్న రాబందు తీర్థయాత్రకు పోయినట్లు.. దయ్యాలు వేదాలు వల్లించినట్లు రేవంత్ రెడ్డి వైఖరి అన్నారు. డిసెంబర్ 9, సోనియా గాంధీ జన్మదిన కానుకగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాలేదు. కేవలం కేసీఆర్ డిసెంబర్ 9 ఆమరణ దీక్ష ఫలితమే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్రోహుల చరిత్ర. ఆనాడు ఆంధ్ర లాభీయింగుకు తలగ్గి తెలంగాణను ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్. ఫజల్ అలీ కమిషన్ సిఫార్సును తుంగలో తొక్కింది నెహ్రూ. 66 ఏళ్ల టిడిపి, కాంగ్రెస్ పాలనలో జై తెలంగాణ అంటే పాపం. అలాంటి క్లిష్ట సమయంలో కెసిఆర్ 2001లో పార్టీ పెట్టకుంటే, పోరాటం చేయకుంటే అసలు తెలంగాణ మాటే లేదు. కేంద్ర మంత్రిగా ఉంటూ.. 32 రాజకీయ పార్టీలను ఒప్పించి, మెప్పించి ప్రణబ్ ముఖర్జీ గారి చేత లేఖ తెచ్చింది కేవలం కేసీఆర్ మాత్రమే. ఇది చరిత్రలో ఉన్న వాస్తవికం. అట్టి సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి ఈ రాష్ట్రం సిగరెట్టా, బీడ అంటూ హేళన చేసింది కాంగ్రెస్, వైయస్ కాదా అంటూ రేవంత్ రెడ్డి పై ఫైరయ్యారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏమాత్రం ప్రాణాలను లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే ప్రధాన లక్ష్యం అంటూ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించి, ప్రత్యేక తెలంగాణ సాధించింది కేసీఆర్ కాదా అంటూ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి సూటిగా ప్రశ్నించారు. "తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ చచ్చుడో"..! అంటూ ఆమరణ దీక్ష చేసింది కేసీఆర్ మాత్రమే. సీఎం రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ఉద్యమం కోసం మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఆంధ్ర కనుసైగలో నడిచే నీవు..? తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు.

**విగ్రహాలపై ఉన్న ధ్యాస..! విద్యార్థులను మీద లేదా..!?**

ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడమే తప్పు.. విద్యార్థుల భవిష్యత్తుపై ఎందుకు ఆసక్తి లేదు. రాష్ట్రంలో కాదు కనీసం నీ సొంత జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను పట్టించుకోని నిర్లక్ష్యపు నీది. మాటలు తప్ప చేతలు లేని ముఖ్యమంత్రివి నీవు. నీ నిర్లక్ష్యం వల్ల ఇంకా ఎంతమంది విద్యార్థులు ఆసుపత్రి పాలవుతారో అంటూ ఘాటుగా సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. హరీష్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్న మాణిక్యం, బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**మఖ్తల్ డిసెంబర్ 11 (జనంసాక్షి) :** ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మక్తల్ మండలంలోని కాచువార్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా కోస్గి మండలంలోని ఏమనగా పల్లెపాడు గ్రామానికి చెందిన భార్యాభర్తలైన ఈడిగి లక్ష్మి, ఈడిగి గిడ్డయ్యలు వారితోపాటు వారి గ్రామానికి చెందిన మరి కొంతమంది గత నెల క్రితం మక్తల్ మండలంలోని కాచువార్ గ్రామానికి పత్తి తీయడానికి వచ్చి ఇక్కడే గుడిసెలు వేసుకుని కూలి పనులు చేస్తున్నారు. ఈ నెల 10 వ తేదీ రాత్రి సమయంలో కాచ్వార్ గ్రామానికి వెళ్లి పాల ప్యాకెట్ తీసుకొని తిరిగి వారి గుడిసెల దగ్గరకు ఈడికి గిడ్డయ్య, మురళి, నాగార్జునలు ముగ్గురు కలిసి వెళ్తుండగా మార్గమధ్యలో ఎన్ హెచ్-167 జాతీయ రహదారిపై కచ్వర్ గ్రామంలో హైదరాబాద్ నుండి మక్తల్ వైపు వెళు న్న టిజి 31జెడ్ 0004 గల ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో గిడ్డయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఈడిగి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

## నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె





**మఖ్తల్ డిసెంబర్ 11 (జనంసాక్షి) :** మక్తల్ లో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈ నెల 12 నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్టు మండల తహసిల్దార్ కి, విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నాం అని, గతంలో 24 రోజులు సమ్మె చేసినప్పుడు ప్రస్తుత సీఎం ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో రెగ్యులరైజ్ చేస్తాను హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు హామీలు నెరవేరలేదు. కావున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 12 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సి, సి.ఆర్.సి కేజీబీవీ, పాఠశాలల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## 12న నారాయణపేటలో సీసీ కెమెరాల ప్రారంభం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** భీష్మ రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో ఏర్పాటు చేసిన CC కెమెరాల ప్రారంభోత్సవం ఈనెల 12వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు నారాయణపేట పీఎస్ వద్ద జరుగుతుంది. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ , డీఎస్పీ ఎన్.లింగయ్య , నారాయణపేట సీఐ బి.శివశంకర్ , ఎస్ఐ ఎ.వెంకటేశ్వర్లు తదితరులు హాజరవుతున్నారు.

## క్షమాపణ చెప్పాలి : కొమురవెల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబడిపల్లినాగరాజు



**కొమురవెల్లి (జనంసాక్షి) :** హైదరాబాదులోని జన్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధులపై మంచు మోహన్ బాబు దాడిచేయడం హేయమైన చర్య అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జర్నలిస్ట్ అంబడిపల్లి నాగరాజు అన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో ఎస్పీకి వినతి





**నాగర్‌కర్నూల్, ఆర్సీ, డిసెంబర్ 11 (జనంసాక్షి) :** టివి9 రిపోర్టర్ రంజిత్‌పై దాడి చేసిన సినిమా హీరో మోహన్ బాబు, వారి అనుచరులపై చర్య తీసుకోవాలని టియూడబ్ల్యూజె (ఐజెయు) నాగర్‌కర్నూల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం బయట యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి, సీనియర్ నాయకులు కింది కొండ మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దర్వేష్ ఖాద్రి, ఉపాధ్యక్షులు రాంప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, పంగిడి చెరువు వెంకటస్వామి, జర్నలిస్టులు చాపల శ్రీనివాస్, బైరెడ్డి వెంకటరెడ్డి, హాకీం భరత్,పురుష రాములు, మహ్మద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జనంసాక్షి):** మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి..తక్షణమే అరెస్ట్ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి అన్నారు. మెదక్ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి అదనపు కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సంతోష్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, ఐజెయూ మాజీ సభ్యులు ఫరూక్ హుస్సేన్ తదితరులుపాల్గొన్నారు.

## ఖండించిన వీపనగండ్ల ప్రెస్‌క్లబ్




**వీపనగండ్ల డిసెంబర్ 12 (జనం సాక్షి) :** జర్నలిస్టులపై జరిగిన దాడిని వీపనగండ్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. మోహన్ బాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముంత కృష్ణయ్య యాదవ్, ముక్తకంఠంతో ఖండించారు. ప్రధాన కార్యదర్శి రవీందర్ దాస్, జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు నటరాజ్, సీనియర్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

## మక్తల్‌లో జర్నలిస్టుల ఆందోళన





**మఖ్తల్,డిసెంబర్ 11 (జనంసాక్షి) :** మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక వివేకానంద చౌరస్తాలో మఖ్తల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 167 జాతీయ రహదారిపైజర్నలిస్టులు నిరసన చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ మరియు ఎస్ఐ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అనంత ప్రసాద్, శివశంకర్, అంజన్ ప్రసాద్, సురేందర్, అయ్యప్ప మాల ధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన



**వనపర్తి టౌన్, డిసెంబర్11 (జనంసాక్షి) :** మోహన్ బాబు పై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోవాలని ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రం రాజీవ్ చౌరస్తాలో టిడబ్ల్యూజే ఐజేయు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఐజేయు మాజీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ బాలస్వామి మల్యాల, టియుడబ్ల్యూజే ఐజేయూ జిల్లా కార్యదర్శి డి.మాధవరావు, స్టాఫ్ రిపోర్టర్లు రాజు, లక్ష్మణ్, విజయ్, సీనియర్ జర్నలిస్టు కె రవిశంకర్ గౌడ్ తదితర జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీకి వినతి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :** మోహన్ బాబు దాడిని ఖండిస్తూ టీయూడ బ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, జడ్చర్లలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో మహబూబ్నగర్ జర్నలిస్టులో నిరసన తెలిపారు. వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, నియోజకవర్గం జర్నలిస్టులు అందరూ కలిసి మహబూబ్ నగర్ ఎస్పీ డి. జానకి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దతేందర్, రామాంజనేయులు, యూనియన్ నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

జడ్చర్లలోని సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున మోహన్ బాబు కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జడ్చర్ల పోలీస్ స్టేషన్కు చేరుకొని సిఐ ఆదిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐజేయు నియోజకవర్గ అధ్యక్షుడు నరేందర్, జర్నలిస్టులు యూనియన్ నాయకులు అమర్,రవి,శ్రీధర్,అహ్మద్,డేవిడ్,మల్లేష్, నరేందర్,శ్రీకాంత్ పాల్గొన్నారు.